## నేడు చిట్యాల ఐలమ్మ విగ్రహావిష్కరణ

**పాల్గొననున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్న ఐలమ్మ విగ్రహం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 25 : మండలంలోని తాటికొండ గ్రామంలో శుక్రవారం చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించనున్నట్లు చాకలి ఐలమ్మ విగ్రహ కమిటీ సభ్యులు, మండల కన్వీనర్ అక్కనపల్లి అంజయ్య, రజక సంఘం నాయకులు అక్కనపల్లి సత్తయ్య, డ్రైవర్ వెంకటయ్య తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ నేడు ఉదయం 11గంటలకు ఎమ్మెల్యే ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని, నియోజకవర్గంలోని రజకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, తెలంగాణ రజక చేతి వృత్తిదారుల రాష్ట్ర కార్యదర్శి ఆశయ్య, జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు, కార్యదర్శి మదార్, గౌడ సంఘం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ పాల్గొనున్నట్లు పేర్కొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన జడ్పీటీసీ

జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి వేయించిన బోరు

లింగాలఘనపురం, జనవరి 25: తాగునీటి సమస్యను జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి పరిష్కరించారు. మండల పరిధి నాగారం గ్రామంలోని గ్రామపంచాయతీ వీధిలో తాగునీటి సమస్య ఉండడంతో కాలనీ వాసులు జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన తన నిధుల నుంచి రూ.1.50లక్షలు కేటాయించి బోరుబావిని తవ్వించడంతోపాటు, విద్యుత్ మోటర్‌ను అమర్చారు. దీంతో గ్రామస్తులు జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## రేపు చెకుముకి టాలెంట్ టెస్ట్

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 25 : శివునిపల్లి బాయ్స్ హైస్కూల్‌లో ఈ నెల 27న మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు చెకుముకి కన్వీనర్ ధారణ సత్య ప్రకాశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుందని, పాఠశాలలో జరిగిన టెస్ట్‌లో 8, 9,10 తరగతుల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రథమంగా నిలిచిన ముగ్గురు విద్యార్థుల చొప్పున మండల స్థాయి టెస్ట్‌కు హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు 98488 20367 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## క్షీరగిరి క్షేత్రంలో గిరి ప్రదక్షిణ

పాలకుర్తి, జనవరి 25 : స్వయంభూ చండికా సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి క్షీరగిరిక్షేత్రంలో గురువారం తెల్లవారుజామున భక్తులు గిరిప్రదక్షిణ కనుల పండువగా నిర్వహించారు. ప్రతి నెలలో పౌర్ణమిని పురస్కరించుకొని గిరిప్రదక్షిణ చేస్తున్నట్లు అర్చకులు తెలిపారు. స్వామివారి స్వాగత తోరణం నుంచి ఓంకారేశ్వరస్వామి ఆలయం ఘాట్ రోడ్డు ప్రాంగణం వరకు భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భాస్కర్, గజ్జి సంతోష్‌కుమార్, సోమేశ్వర్ పాల్గొన్నారు.

కలెక్టర్ చేతులమీదుగా బహుమతి అందుకుంటున్న సమీర

## సమీరకు జిల్లాస్థాయి బహుమతి

బచ్చన్నపేట, జనవరి 25 : ఆదర్శ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జీ సమీరకు పద్యరచన పోటీల్లో జిల్లా స్థాయి తృతీయ బహుమతి లభించింది. భవిష్యత్ ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా ఎన్నికల యంత్రాంగం జిల్లాస్థాయి పద్యరచన పోటీలు నిర్వహించగా, సమీర పాల్గొని బహుమతి దక్కించుకున్నది. జనగామలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ శివలింగయ్య చేతుల మీదుగా రూ.3వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రిన్సిపాల్ కర్ల కృష్ణవేణి, ఉపాధ్యాయులు అభినందించారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

జఫర్‌గఢ్, జనవరి 25 : మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గబ్బెట బుచ్చయ్య తండ్రి పోచయ్య(80) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి పోచయ్య మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

REAL ESTATE

HOUSE FOR SALE

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ :1 - సింగిల్ బెడ్ రూం & 1- డబుల్ బెడ్‌రూం, 1st ఫ్లోర్ 2-పోర్షన్స్, డబుల్‌బెడ్ రూమ్, పెంట్‌హౌస్ 1 – డబుల్ బెడ్‌రూం, పార్కింగ్ సౌకర్యం, గ్రౌండ్‌ఫ్లోర్ 1 కార్ & 3 బైక్స్, సెల్ : 9704643450/9652979107
KMM-10571

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ విత్ పార్కింగ్, 3– కార్స్ పార్కింగ్ & 10 బైక్స్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ 2 డబుల్ బెడ్ రూమ్స్, 1st ఫ్లోర్ – 3 డబుల్ బెడ్‌రూమ్స్, IInd ఫ్లోర్ -3 డబుల్ బెడ్‌రూమ్స్ సెల్ : 9704643450/9652979107
KMM-10570

PLOTS FOR SALE

★అతి తక్కువ ధరలో ప్లాట్లు.. 121 చ.గజాల ప్లాటు రూ. 2,40,000/- యాదగిరి గుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు) స్పాట్ రిజి||-100% వాస్తు, ఫెన్సింగ్, గేటు, సెక్యూరిటీ కలదు. సెల్: 9030769178
NTW-323116

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# 31లోపు హామీలు అమలు చేయాలి

- రైతుబంధు, రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలి
- ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతతో పని చేయాలి
- మండల సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- సభకు గైర్హాజరైన అధికారులపై చర్యలకు ఆదేశం

మండల సభలో సర్పంచులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్‌గఢ్, జనవరి 25: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల మేరకు ఈ నెల 31లోగా రైతు రుణ మాఫీ, రైతుబంధు పథకాలను అమలు చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ రడపాక సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయాశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు డిసెంబర్ 9 వరకు రూ.2లక్షల రుణమాఫీ, అర్హులైన రైతులందరికీ రైతుబంధు పథకాలను అమలు చేస్తామని స్వయంగా రేవంత్‌రెడ్డి ప్రకటించారన్నారు. అధికారంలోకి వచ్చి 45రోజులు దాటినా రైతు సమస్యలను పరిష్కరించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు అర్హులైన రైతులకు రుణమాఫీ, రైతుబంధు పథకాలను అమలు చేయాలని సభలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వానికి 100 రోజుల గడువు ఇస్తున్నామని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలన్నీ అమలు చేసి చిత్తశుద్ధి చాటాలని పేర్కొన్నారు. కాగా సభకు వివిధ శాఖల అధికారులు గైర్హాజర్ కావడంతో ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అధికారులు మండల సభకు సరైన నివేదికలతో రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు మెమోలు జారీ చేసి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీధర్‌స్వామిని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. మండలంలోని అన్నిశాఖల అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోకి వెళ్లి సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు పాటుపడాలని, అప్పుడే ప్రజల అభిమానం చూరగొంటారని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 31తో సర్పంచుల పదవీకాలం పూర్తి అవుతుండడంతో ఎమ్మెల్యే శ్రీహరి సర్పంచులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. సర్పంచులకు అభినందనలు తెలుపుతూ గ్రామాల అభివృద్ధికి వారు చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. గ్రామాల్లో పల్లెప్రగతి కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేసి, మౌలిక సదుపాయాల కల్పనకు సర్పంచులు విశేష కృషి చేశారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఇల్లందుల బేబీ, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, వైస్ ఎంపీపీ కొడారి కనుకయ్య, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, తహసీల్దార్ ఆంజనేయులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## పాత ఓటర్లూ దరఖాస్తు చేసుకోవాలి

మాట్లాడుతున్న తహసీల్దార్ వినయలత

లింగాల ఘనపురం, జనవరి 25: పట్టభద్రుల ఎన్నికల కోసం పాత ఓటర్లు సైతం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ వినయలత అన్నారు. గురువారం తన కార్యాలయంలోని చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో ఎక్కడా మండల పట్టభద్రులు ఉన్నా ఆ ప్రాంతంలోని మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో కానీ, తహసీల్దార్ కార్యాలయాల్లో ఫిబ్రవరి 6లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు 2020 నవంబర్ ఒకటి వరకు డిగ్రీ పూర్తిచేసి ఉండాలని, సర్టిఫికెట్ ప్రతులతోపాటు, ఆధార్‌కార్డు ప్రతిని, పాస్‌పోర్టు సైజు ఫొటోను జత పర్చాలన్నారు. ఫాం–18 ద్వారా, డిగ్రీ సర్టిఫికెట్, ఓటరు ఐడీ, ఆధార్ జిరాక్స్‌లపై గెజిటెడ్ ఆఫీసర్‌తో అటెస్టేషన్ చేయించాలని వివరించారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ భగత్, ఆర్‌ఐ కిశోర్, ఏఆర్‌ఐ రాజేశ్, సర్వేయర్ బొల్లం సంపత్ పాల్గొన్నారు.

## 15వ ఫైనాన్స్ నిధులకు పనుల ప్రతిపాదనలు

దేవరుప్పుల, జనవరి 25: 2024– 25 ఆర్థిక సంవత్సరానికిగాను కేటాయించిన 15వ ఫైనాన్స్ నిధుల వినియోగానికి గ్రామాల్లో ప్రాధాన్యతా క్రమంగా చేపట్టే పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని ఎంపీడీవో ఉమామహేశ్వర్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్‌లో ఎంపీపీ బస్వ సావిత్రి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీటీసీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఈ నిధులతో చేయాల్సిన పనులకు ప్రతిపాదనలు తీసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్, ఎంపీటీసీలు తోటకూరి రేణుక, దుబ్బాక కవి, యాకూబ్ నాయక్, మేడ కల్యాణి, ఉపేందర్, పానుగంటి గిరి, అనీత, జాకీర్ పాల్గొన్నారు.

# నర్సరీలను తనిఖీ చేసిన ఏపీడీ

చిన్నపెండ్యాలలోని నర్సరీని పరిశీలిస్తున్న ఏపీడీ చంద్రశేఖర్

చిల్పూరు, జనవరి 25: మండలంలోని చిన్నపెండ్యాల, దేశాయితండా, పల్లగుట్ట, గ్రామాల్లోని నర్సరీలను గురువారం ఏపీడీ చంద్రశేఖర్ తనిఖీ చేశారు. నర్సరీల్లో ఎంత మొత్తంలో మొక్కలు ఉన్నాయి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో నర్సరీని తప్పనిసరిగా ఏర్పాటు చేసి మొక్కలు పెంచాలన్నారు. ప్రతి గ్రామంలో నాటిన మొక్కల నిర్వహణకు వనసేవకులు రోజూ నీరు పోసే అందించే విధంగా తగు చార్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి నర్సరీని పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్‌ఏలు, మేట్స్, వన సేవకులు నిత్యం పర్యవేక్షించాలని, పనులు త్వరగా జరిగే విధంగా చూడాలన్నారు. ఆయన వెంట ఏపీవో మోహన్‌రావు, టీఏలు చేరాలు, కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శులు బాపునాయక్, రాజు, ఎఫ్‌ఏలు కవిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మహిళా సాధికారత శిక్షణకు ‘క్రీస్తుజ్యోతి’ విద్యార్థుల ఎంపిక

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి

జనగామ రూరల్, జనవరి 25: మండల పరిధి యశ్వంతాపూర్ గ్రామంలోని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో క్యాప్ జెమిని సాఫ్ట్‌వేర్ ద్వారా సెంటర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత ఉద్యోగ నైపుణ్యత పెంపొందించేందుకు నిర్వహించిన శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. ఇందులో 123మంది క్రీస్తుజ్యోతి విద్యార్థులు పాల్గొనగా 91మంది అర్హత సాధించారు. వారిలో 50మందిని 500 గంటల సాఫ్ట్‌వేర్ శిక్షణకు, బీటెక్ ప్రాజెక్ట్‌కు ఉచిత వంద శాతం ఉద్యోగ అవకాశానికి అర్హత సాధించారని కళాశాల డైరెక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ ఇమ్మానుయేల్, కార్పొరేట్ ట్రైనర్ సంజయ్ కుమార్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు, వివిధ విభాగాలు అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

- ఎంపీపీ తేజావత్ గోవర్ధన్
- ఆగాపేటలో గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం

జీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నర్మెట, జనవరి 25 : గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అన్నారు. మండలంలోని ఆగాపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముప్పిడి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు రాకుండా, పాలన పరమైన సమస్యలు లేకుండా ఉండాలని మాజీ సీఎం కేసీఆర్ మారుమూల తండాలు, పల్లెలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్ది ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించారన్నారు. గ్రామాల్లో వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు ఏర్పాటు చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేయలేని పనులు బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. రానున్న లోక్‌సభతోపాటు అన్ని ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్ తరపున నిలబడుతారని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలను ప్రజలు గుర్తించారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, ఎంపీటీసీ ఎర్రుల చైతన్య, ఉపసర్పంచ్ వసంత, వార్డు సభ్యులు రవి, సరిత, సౌజన్య, సుధాకర్, సువర్ణ, దిలీప్, నర్మెట ఎంపీటీసీ కల్యాణం మురళి, రైతులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే జీపీ భవనాలకు మహర్దశ

జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ పద్మాఅశోక్

జఫర్‌గఢ్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే నూతన గ్రామ పంచాయతీ భవనాలకు మహర్దశ చేకూరిందని మండలంలోని తమ్మడపల్లి(జి) సర్పంచ్ అన్నెపు పద్మా అశోక్ అన్నారు. గ్రామంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నూత న గ్రామ పంచాయతీ భవనాన్ని గు రువారం సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. గ్రామంలో కొత్త గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి తన భర్త అన్నెపు అశోక్ సొంత డబ్బులను వెచ్చించి స్థలాన్ని కొనుగోలు చేశాడన్నారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు మాట్లాడుతూ.. తమ్మడపల్లి(జి) గ్రామంలో నూతన జీపీ నిర్మాణానికి స్థలాన్ని కొనుగోలు చేయడమే కాకుండా బిల్లులు రాకున్నా, భవన నిర్మాణం పూర్తి చేసిన సర్పంచ్ అన్నెపు పద్మా అశోక్ దంపతులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు, ఉప సర్పంచ్ శంషొద్దీన్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, గ్రామస్తులు హాజరయ్యారు.

# అర్హులందరికీ బ్యాంకు రుణాలు

**డీసీసీ బ్యాంకు మేనేజర్ మహబూబీ**

డీసీసీబీ సేవలపై అవగాహన కల్పిస్తున్న మేనేజర్ మహబూబీ

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 25: అర్హులైన ఖాతాదారులు, ప్రజలకు తమ బ్యాంకులో రుణాలు అందించనున్నట్లు డీసీసీ బ్యాంకు మేనేజర్ మహబూబీ అన్నారు. గురువారం జఫర్‌గఢ్ మండల కేంద్రంతోపాటు వడ్డేగూడం, హిమ్మత్‌నగర్ గ్రామాల్లో డీసీసీబీ ఆధ్వర్యంలో నాబార్డు సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ తమ బ్యాంకులో క్రాప్‌లోన్ కార్డ్స్, క్రాప్‌లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్, ట్రాక్టర్, హార్వెస్టర్ వంటి వాటిపై రుణాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. డిపాజిట్లపై ఇతర బ్యాంకుల కంటే 8.1శాతం వడ్డీ ఉంటుందని, గోల్డ్‌లోన్, లాకర్ సౌకర్యం కూడా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎంజేబీవై, పీఎంఎస్‌బీవైని వినియోగించుకోవాలన్నారు. సూపర్‌వైజర్ కృష్ణకాం త్, పీఏసీఎస్ సీఈవో భాస్కర్, సిబ్బంది సాయి, అనిల్, వెంకటేశ్ పాల్గొన్నారు.

# ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి : కలెక్టర్

సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

జనగామ (నమస్తే తెలంగాణ), జనవరి 25: ప్రజా స్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య కోరారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఎన్‌ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రతి భారతీయుడు ఓటు హక్కు కలిగి ఉండాలని, ఎలాంటి ప్రలోబాలకు లోను కాకుండా వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్లు, అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి, ఎన్‌ఎంఆర్ గార్డెన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. గార్డెన్‌లో నిర్వహించి కార్యక్రమంలో ఓటరు ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు, దేశభక్తి గీతాలు ఎంతగానో ఆకర్శించాయి. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి, యువత, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జండర్లను సన్మానించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వీ సుహాసిని, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, ఆర్డీవో మురళీకృష్ణ, డీఈవో రాము, డీఐఈవో శ్రీనివాస్, ఏవో రవీందర్, డీడబ్ల్యూవో జయంతి, సాధిక్ ఫౌండేషన్ చైర్మన్ సాధిక్ అలీ, అధికారులు పాల్గొన్నారు.

## ‘కుష్టు నివారణకు కృషి చేయాలి’

పీహెచ్‌సీని సందర్శించిన రాష్ట్ర బృందం

దేవరుప్పుల, జనవరి 25: ప్రభుత్వం 2027 నాటికి కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని కుష్టు నివారణ సంస్థ రాష్ట్ర బృందం డీపీఎంవో వెంకటేశ్వరాచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర కుష్టు నివారణా బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రవితేజ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బృందం సభ్యులు పలు సూచనలు చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర బృందం సభ్యులు సురేందర్, జిల్లా డీపీఎంవో దేవిక, పరశురాం, నోడల్ పర్సన్ భాగ్యమ్మ, సంపూర్ణ, పల్లె దవాఖాన వైద్యులు ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతర వేలం పాట ఆదాయం రూ.16 లక్షలు

చిల్పూరు, జనవరి 25: మండల కేంద్రంలో గురువారం సమ్మక్క–సారలమ్మ జాతరలో షాపుల ఏర్పాటు కోసం టెండర్లు నిర్వహించగా రూ.16లక్షల ఆదాయం వచ్చినట్లు జాతర ఆలయ ఈవో వంశీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 21నుంచి 24 వరకు మూడు రోజులపాటు జరిగే సమ్మక్క–సారలమ్మ జాతరలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని తెలిపారు. గతంలోకంటే మెరుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. టెండర్లతో రూ.16లక్షల ఆదాయం రాగా, మద్యం కోసం రూ.5.25లక్షలు, కోళ్లకు రూ. 3.06 లక్షలు, బెల్లం రూ.2.23 లక్షలు, కొబ్బరికాయలు రూ. 2.52లక్షలు, మొక్కుబడి వెండ్రుకలు రూ.1.15 లక్షలు, కొబ్బరికాయ చిట్టీలు రూ.1.54లక్షలు, లడ్డూ ప్రసాదం రూ.25వేలు, మొత్తం రూ.16 లక్షలు వచ్చినట్లు జాతర ఈవో వంశీ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎద్దునూరి రవీందర్, ఎంపీటీసీ కంకటి రవీందర్, చిల్పూరు ఎస్సై బొల్లం వినయ్‌కమార్, ఉపసర్పంచ్ కంకటి రాజన్న, గ్రామస్తులు కల్లకోళ్ల బాలరాజు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో బ్యాంకు ఏర్పాటు చేయాలి

బచ్చన్నపేట, జనవరి 25: మండల కేంద్రంలోని సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖను ప్రజలు, ఖాతాదారులకు అందుబాటులో ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇటీవల బ్యాంకు అగ్రిమెంట్ ముగియడంతో ఇతర ప్రాంతానికి తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# అర్హులు ఓటు హక్కు కలిగి ఉండాలి

- ఆర్డీవో వాసం రామ్మూర్తి
- ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం
- విద్యార్థులతో కలిసి ర్యాలీ

స్టేషన్‌ఘన్‌పూర్ : సీనియర్, నూతన ఓటర్లను సన్మానిస్తున్న అధికారులు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 25 : అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, వారు ఖచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో వాసం రామ్మూర్తి అన్నారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్ నుంచి శివాజీ సర్కిల్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి, ప్రతిజ్ఞ చేయించి, ఓటు హక్కు ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం హైస్కూల్‌లో సీనియర్, నూతన ఓటర్లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు వేసిన ముగ్గులను పరిశీలించి వారికి బహుమతులు అందజేశారు. అనంతరం ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఓటు ద్వారా ప్రాంత అభివృద్ధికి కృషి చేసే నాయకులను ఎంచుకొనే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బీ విజయకుమార్, ఆర్‌ఐ రవీందర్, నోడల్ అధికారి కొమురయ్య, ఎస్సై నాగరాజు, హెచ్‌ఎం షారోన్, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, వీఆర్‌ఏలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

కొడకండ్ల : మండల కేంద్రంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని తహసీల్దార్ అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, డీటీ చంద్రమోహన్ ఆధ్వర్యంలో వివిధ కార్యాక్రమాలు నిర్వహించారు.

### ప్రజాస్వామ్యంతోనే సుపరిపాలన

దేవరుప్పుల : ప్రజాస్వామ్యంతోనే సుపరిపాలన లభిస్తుందని, ఇందుకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ హుస్సేన్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో పాఠశాలల, కళాశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో తహసీల్దార్ హుస్సేన్‌తో పాటు ఎంపీపీ బస్వ సావిత్రి, ప్రభుత్వ కళాశాల ప్రిన్స్‌పాల్ రాపోలు ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో మన దేశంలోనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్నదని, దీనికి ఓటు హక్కు ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ఓటరు హక్కు ప్రాధాన్యతను వివరించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రాజు, ఆంధ్రయ్య, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

### బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని గ్రామాల్లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని బీఎల్‌వోల ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీలు తీసి ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. ప్రధాన కూడళ్లలో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. బచ్చన్నపేట హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ విశాలక్ష్మి, హైస్కూల్ హెచ్‌ఎం, బీఎల్‌వోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### జఫర్‌గఢ్‌లో అవగాహన ర్యాలీ

జఫర్‌గఢ్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గాంధీ సెంటర్‌లో విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గణేశ్‌రెడ్డి, డీటీ హరిప్రసాద్, ఆర్‌ఐ అనిల్‌బాబు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.